క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కోడూరు యూపీఎస్ హెచ్ఎం రాచకొండ ప్రభాకర్ అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన ఎస్ఎంసీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాల విద్యాశాఖ నూతనంగా తీసుకొచ్చిన వర్క్‌బుక్స్‌పై వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ చైర్మన్ తండు దశరథ, ఉపాధ్యాయులు సాయిలు, రాము, వార్డు సభ్యుడు గంట మల్లయ్య, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ రెండోదశకు బీఎన్‌రెడ్డి పేరు పెట్టాలి

అర్వపల్లి : ఎస్సారెస్పీ రెండోదశకు మాజీ ఎంపీ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దివంగత భీంరెడ్డి నర్సింహారెడ్డి పేరును నామకరణం చేయాలని ఎంసీపీఐ యూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు గోదావరి జలాలను తీసుకురావడానికి బీఎన్ అహర్నిషలు పోరాడారని చెప్పారు. బీఎన్ కృషి వల్లే గోదావరి జలాలు వస్తున్నాయని తెలిపారు. బీఎన్ అస్తికలు కలిపిన చోట ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి స్మృతి వనాన్ని నిర్మించాలని కోరారు. ఆయన వెంట బీఎన్ అభిమానులు వీరస్వామి, వెంకన్న, భిక్షం, వేముల పెదనర్సయ్య, రమేష్, స్వరూప, పద్మ తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా దరఖాస్తుల పరిశీలన



జాజిరెడ్డిగూడెంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీఓ సందీప్‌కుమార్

అర్వపల్లి : గృహలక్ష్మి పథకం దరఖాస్తుల సర్వేను పారదర్శకంగా చేపట్టి అర్హులకు పథకం అందేలా చూడాలని ఎంపీఓ సందీప్‌కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం తదితర గ్రామాల్లో దరఖాస్తుల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలో 1,667 దరఖాస్తులు రాగా కార్యదర్శులు దరఖాస్తుదారుల ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఉపేందర్‌రావు, నెహ్రూనాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



ధర్నా చేస్తున్న సంఘం నాయకులు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు అందుబాటులో ఉండే డిగ్రీ కళాశాల తీసుకరాకపోవడం శోచనీయమన్నారు. సీఎం కేసీఆర్ ఆదివారం సూర్యాపేటలో జరిగే బహిరంగ సభలో డిగ్రీ కళాశాలను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మహేష్, అశోక్, మధుకర్, మల్లేష్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు ప్రకటించాలి

కోదాడ : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, దీనిపై ఆదివారం సూర్యాపేటలో జరిగే సభలో సీఎం కేసీఆర్ ప్రకటన చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బడుగుల సైదులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. పాత పెన్షన్ విధానం వల్ల ప్రభుత్వంపై ఏ మాత్రం భారం పడదని అన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నాగారం : నాగారం తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బ్రహ్మయ్యను శనివారం సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా కార్యదర్శి వేముల రామ్మూర్తి, నియోజకవర్గ కార్యదర్శి చిత్తలూరు యాదగిరి, మండల అధ్యక్షుడు చిగుళ్ల ప్రశాంత్, కార్యదర్శి బొమ్మగాని యాదగిరి, ఉపాధ్యక్షుడు గంగయ్య ఉన్నారు.



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సమాచార హక్కు సమితి సభ్యులు

గ్రామాల్లో స్వచ్ఛమైన సంకల్పం

- అధికారుల పర్యవేక్షణతో గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు
- పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్న ప్రజలు

చివ్వెంల : గ్రామాల్లో స్వచ్ఛ సంకల్పం పటిష్టంగా అమలుచేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్మికులు ప్రతి రోజూ గ్రామాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. సేకరించిన చెత్తను పంచాయతీ ట్రాక్టర్లతో డంపింగ్ యార్డుకు తరలిస్తూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఇంటింటికీ చెత్త సేకరణ నిర్వహిస్తుండగా పారిశుద్ధ్యంలో ప్రజల భాగస్వామ్యం కూడా పెరిగింది. ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను పంచాయతీ ట్రాక్టర్లకు అందించి స్వచ్ఛతకు పాటుపడుతున్నారు. గతంతో పోలిస్తే పారిశుద్ధ్యం మెరుగుపర్చడంతో ప్రజలు తోడ్పాటు అందిస్తున్నారు. దీంతో గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక పారిశుద్ధ్య కార్మికుడిని నియమించగా వారు ప్రతిరోజూ స్వచ్ఛత కోసం శ్రమిస్తున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులు, డ్రెయినేజీల నిర్మాణాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.



సేవాలాల్ తండాలో చెత్తను సేకరిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

చెత్త సేకరణపై ప్రత్యేక శ్రద్ధ



గ్రామంలో చెత్తను తొలగించి పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజూ చేపడుతున్న పనులను పర్యవేక్షిస్తున్నాం. గ్రామంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, తడి పొడి చెత్తను వేరుచేస్తున్నాం.

– బొల్లం అశోక్, పంచాయతీ కార్యదర్శి, సేవాలాల్ తండా

పారిశుద్ధ్యం మెరుగుకు కృషి



గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పర్చేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం. దీనికి సంబంధించి పంచాయతీ సిబ్బందితో ఎప్పటికప్పుడు చర్చించి పరిసరాల పరిశుభ్రతకు పాటుపడుతన్నాం. కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికులు చేసే పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

– టి.గోపి, ఎంపీఓ

ఫొటో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం



భానుపురి : ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి

భానుపురి : సమాజ హితంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఫొటో జర్నలిస్టులను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడారు. ఫొటోగ్రఫీ రంగంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది అన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తమ ఫొటోల రూపంలో పత్రికలకు అందించి ఆ సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తున్న ప్రతి ఫొటో జర్నలిస్టు అభినందనీయుడే అన్నారు. తెలంగాణ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన సూర్యాపేట ఫొటో జర్నలిస్టులు యాకయ్య, సైదిరెడ్డి, బ్రహ్మచారిలను ఆయన అభినందించారు. వారితోపాటు ఫొటో జర్నలిస్టులు చెంచల లక్ష్మణ్, భిక్షం, రూథర్, బచ్చు పురుషోత్తములను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, డెయిరీ కార్పొరేషన్ చైర్మన్ సోమ భరత్ కుమార్, గుడిపూడి వెంకటేశ్వర్ రావు, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిరుమలగిరి గాంధీనగర్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరు యాదగిరి, జిల్లా కోశాధికారి లాల్, మండల అధ్యక్షుడు జలగం వేణు, ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి శ్యామ్, ఉపాధ్యక్షుడు సాయి గౌతమ్, రమేష్, సీనియర్ ఫొటోగ్రాఫర్లు కిష్టునాయక్, శ్రీరాములు, సుధీర్, గంగాధర్, భాస్కర్, అశోక్, శ్రీనివాస్, చింకు, అజ్జు, పరశురాములు, రమేష్, ప్రవీణ్, శ్రీను పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి జంబారపు అశోక్, సంఘం మండల గౌరవ అధ్యక్షుడు రామలింగం, అధ్యక్షుడు చిలువేరు వెంకన్న, తేలుకుంట్ల ప్రభాకరాచారి, రేసు రవి, ఆకుల నరేష్, గుండగాని లింగయ్య, జంబారపు సంపత్, తాళ్లపెల్లి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు



మద్దిరాలలో లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక



అర్వపల్లి : కొమ్మాల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు దాసరి భిక్షం, సూరారపు రమేష్, హేమేందర్, హేమంత్‌లతో పాటు కొంతమంది ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, గంగదేరి శ్రీనివాస్, సైదులు, కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, మాదం వీరారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాగారం : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు సంపతి నర్సయ్య, సంపతి జ్యోతి, సురేష్, బుడతకళ్ల శ్రీను, వెంకటమ్మ, సుమలత, దాసరి యాదమ్మ, ఎర్ర శోభన్, బాబు, రేణుక, కడియం సురేష్, కూరేళ్ల రవిలతోపాటు మరికొంత మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, ఎర్ర నరేష్, ముద్దిరెడ్డి శేఖర్‌రెడ్డి, గట్టు వెంకటనారాయణ, లాజర్, కల్లెట్లపల్లి రాములు, నాతి మహేష్, జంపాల రాజు, చిలుకూరి చిరంజీవి, కదారి పద్మయ్య, తీగుళ్ల యాదగిరి, జాన్‌ప్రసాద్, సుధాకర్, వెంకటయ్య, సోమయ్య, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

597 దరఖాస్తులు

అర్వపల్లి : తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 17 మద్యం దుకాణాలకు గాను 597 దరఖాస్తులు వచ్చాయి. సర్కిల్ పరిధిలోని తిరుమలగిరిలో 4 దుకాణాలకు 112 దరఖాస్తులు, తుంగతుర్తిలో 3 దుకాణాలకు 101 దరఖాస్తులు, నూతనకల్‌లో 3 దుకాణాలకు 128 దరఖాస్తులు, అర్వపల్లిలో 3దుకాణాలకు 101 దరఖాస్తులు, నాగారంలో 3దుకాణాలకు 128 దరఖాస్తులు, మద్దిరాలలో 2 దుకాణాలకు 75 దరఖాస్తులు వచ్చాయని తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ బాలోజీనాయక్, ఎస్ఐ గణేష్ తెలిపారు. కాగా ఈ నెల 21న లాటరీ పద్ధతిలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో కలెక్టర్ సమక్షంలో దుకాణాల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు.

పశువులకు టీకాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తొట్టిబావితండాలో పశువైద్య సిబ్బంది శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అర్జున్, వీఎల్ఓ కేఎస్ఎస్ పద్మ, సిబ్బంది యాకస్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ పోటీలో కాంస్య పతకం

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట గ్రామ ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎన్‌సీసీ క్యాడెట్ బి.మణిదీపిక ఈ నెల 10 నుంచి 19వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగిన జాతీయ స్థాయి ఎన్‌సీసీ ఇంటర్ గ్రూప్ షైరింగ్ కాంపిటీషన్‌లో కాంస్య పతకం సాధించింది. దీంతో విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపల్ శంకర్‌నాయక్, ఎన్‌సీసీ ట్రైనర్ రాజయ్య శనివారం అభినందించారు.

పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్ల సమావేశం



శాంతినగర్ పాఠశాలలో సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు

నాగారం : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థుల ప్రగతి, పఠన సామర్థ్యాలు, పాఠశాలల్లోని మౌలిక వసతులపై చర్చించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక పీరియడ్ కేటాయిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, పిల్లల చదువుపట్ల నిర్లక్ష్యం వహించొద్దని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు వాసం ప్రభాకర్, పల్స వెంకన్న, నారాయణ, వి.శైలజ, వి.మల్లయ్య, మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ కుంట రమేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, ఆయా పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పనిచేయని సెంట్రల్ లైటింగ్

- అంధకారంలో అర్వపల్లిలోని హైవే
- కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువు
- పట్టించుకోని అధికారులు



లైట్లు వెలగక అంధకారంగా మారిన అర్వపల్లిలోని తుంగతుర్తి హైవే

అర్వపల్లి : నకిరేకల్–తానంచర్ల జాతీయ రహదారిపై అర్వపల్లి వైజంక్షన్ నుంచి జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి రోడ్లలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లు పనిచేయడంలేదు. దీంతో జాతీయ రహదారి మొత్తం అంధకారంగా మారింది. ఈ రూట్లలో 30 మీటర్లకు ఒక సెంట్రల్ లైటింగ్ స్తంభాన్ని ఏర్పాటు చేసి లైట్లు బిగించారు. మొత్తం 300 మీటర్ల పొడవునా తుంగతుర్తి వైపు ఐదు, జాజిరెడ్డిగూడెం వైపు మరో ఐదు సెంట్రల్‌లైట్ల స్తంభాలను ఏర్పాటు చేశారు. స్తంభానికి రెండు వైపులా రెండు లైట్ల చొప్పున బిగించారు. కానీ ఈ లైట్లు ఏర్పాటు చేసినప్పటి నుంచి సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. సెంట్రల్ లైటింగ్ నిర్వహణ సరిగా లేకపోవడంలో లైట్లు పనిచేయని పరిస్థితి ఏర్పడుతుంది. నెల రోజులుగా లైట్లు సరిగా వెలగక సాయంత్రమైతే జాతీయ రహదారి అంధకారంగా మారి రాత్రి వేళలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ లైట్లకు గతంలో ఆన్ ఆఫ్ సౌకర్యం కూడా లేకపోవడంతో రేయింబవళ్లు వెలిగేవి. కానీ ప్రస్తుతం లైట్లు అసలే వెలగని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానికులు పలుమార్లు రోడ్డు నిర్మాణ కంపెనీ వారి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించి సెంట్రల్ లైట్లకు మరమ్మతు చేయించి శాశ్వతంగా వెలిగేలా చూడాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

లైట్లు వెలగక ప్రమాదాలు



జాజిరెడ్డిగూడెం రూట్లో గత కొద్ది రోజులుగా సెంట్రల్ లైట్లు వెలగక హైవే రోడ్డు అంధకారంగా మారింది. దీంతో రాత్రి వేళలో లైట్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనేఈ లైట్లను మరమ్మతు చేయించి వెలిగేలా చూడాలి.

– ఎస్‌కె.నజీర్, జాజిరెడ్డిగూడెం రోడ్డు, అర్వపల్లి

అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు



తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం రెండు హైవే రూట్లలో సెంట్రల్ లైట్లు వెలగని విషయాన్ని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. లైట్లు వెలగక రాత్రి వేళల్లో హైవేపై ఏమి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

– ఈదురు వీరపాపయ్య, అర్వపల్లి

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



సూర్యాపేట రూరల్ : రాయినిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, రవీంద్ర కుమార్



ఆత్మకూర్ (ఎస్) : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

సూర్యాపేట రూరల్ : నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి నివేదన బహిరంగ సభను విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెం గ్రామంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు ముత్యాల పిచ్చయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు చిత్తలూరి క్రిష్ణ, సంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, యల్లయ్య, రవి, జానిబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సూర్యాపేటలో నేడు జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లు కోరారు. శనివారం మండల పరిధిలోని జానారెడ్డినగర్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రగతి నివేదన సభకు భారీ ఎత్తున ప్రజలను తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నివేదన సభను జయప్రదం చేయాలి

ఆత్మకూర్ (ఎస్) : సూర్యాపేట జిల్లాకేంద్రంలో జరగనున్న ప్రగతి నివేదన సభను జయప్రదం చేయాలని నాగార్జున సాగర్ శాసన సభ్యుడు నోముల భరత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20న సీఎం కేసీఆర్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని అన్నారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభకు 2లక్షలకు పైగా ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు, ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, బత్తుల ప్రసాద్, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, మల్లయ్య, భిక్షం, ప్రశాంత్, రంగారెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే ప్రగతి నివేదన సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్యయాదవ్ కార్యకర్తలను కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బత్తుల సాయిలుగౌడ్, బత్తుల విజయ్‌కుమార్, జాకీర్‌హుస్సేన్, మొగుళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బందెల అర్వపల్లి కోరారు. శనివారం సీతారాంపురంలో సీఎం సభ విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సభకు ఇంటింటికి ఒకరు తరలివెళ్లాలన్నారు. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షుడు అరిగె వెంకన్న, సుంకరి వెంకన్న, చిత్రాల వీరయ్య, యాదగిరి, బి.శశికాంత్, ఎ.ప్రశాంత్, రామ్మూర్తి, కిష్టయ్య, వెంకన్న, పరశురాములు, రమేష్, వెంకన్న, బందెల అంజి, మనోజ్, మహేందర్ పాల్గొన్నారు.

నాగారం : సూర్యాపేటలో నేడు జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మంత్రి జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ ప్రారంభించి, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, దోమల బాలమల్లు, పొదిల రమేష్, చిల్లర చంద్రమౌళి, గుంటకండ్ల ముకుందారెడ్డి, కూరం వెంకన్న, కుంభం కర్ణాకర్, కన్నెబోయిన మల్లేష్, చిప్పపల్లి సోమయ్య, తరాల ఆంజనేయులు, మురళీ, సైదులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నాగారం : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



అర్వపల్లి : సీతారాంపురంలో..

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



తుంగతుర్తిలో 5కే రన్‌లో పాల్గొన్న అధికారులు

తుంగతుర్తి : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు. ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో అధికారులు, విద్యార్థులతో కలిసి 5కే రన్ నిర్వహించి మాట్లాడారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం భారతదేశం అన్నారు. ఓటు హక్కు పవిత్రమైనదని, పరిపాలనా విధానానికి ఆయుధం లాంటిదని అన్నారు. దేశ, రాష్ట్ర చట్టసభల్లో, స్థానిక స్వపరిపాలన సంస్థల్లో అనేక విప్లవాత్మక మార్పులకు ఓటు హక్కు నాంది పలికిందన్నారు. ఓటరు విజ్ఞతతోనే ప్రజాస్వామ్య ప్రగతి, దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు వి.బ్రహ్మయ్య, శ్రీనివాసరావు, ఎంఈఓ బోయిని లింగయ్య, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదవ యుద్ధభేరి సభ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : ఈ నెల 25న హైదరాబాద్‌లో జరిగే యాదవ యుద్ధభేరి సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక జిల్లా గౌరవ సలహాదారు ఆవుల అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొల్లక బొబ్బయ్య, కొరివి సతీష్, బొల్లక సైదులు, వెంకట రమేష్, గురునాథం, సైదులు, నాగరాజు, చౌడయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే దళితబంధు ఇవ్వాలి

మునగాల : దళితబంధును రాజకీయాలకతీతంగా అర్హులకే కేటాయించాలని బరాఖత్‌గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన ఎస్సీ కులస్తులు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మంగయ్య, బాలకృష్ణ, రఘు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీ దళారులు వారి అనుచరులనే దళితబంధు పథకానికి ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అర్హత కలిగిన వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

సీపీఎం నుంచి సస్పెన్షన్

మునగాల : నరసింహులగూడెం మాజీ సర్పంచ్, సీపీఎం మండల కమిటీ సభ్యుడు నందిపాటి వెంకయ్యను సీపీఎం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకయ్య గత కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. అధికార పార్టీ ఇచ్చే తాయిలాలకు, దళితబంధుకు ఆశపడి పార్టీకి నమ్మకద్రోహం చేసిన వారిని ప్రజలు సహించరని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వినోద్, బత్తిని తరుణ్, నవీన్ పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమ

చిలుకూరు : చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నగదు జమ అయిన్నట్లు సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్ తెలిపారు. శనివారం చిలుకూరు పీఏసీఎస్ కార్యాలయంలో రుణమాఫీ అయిన రైతుల జాబితాను ప్రదర్శించి మాట్లాడారు. సంఘం పరిధిలో సుమారుగా 3 వేల మంది రైతులకు 7 కోట్ల 76 లక్షల 80 వేల రుణమాఫీకి సంబంధించి ప్రస్తుతం 2 కోట్ల 78 లక్షల 52 వేలు రైతుల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, డైరెక్టర్లు కస్తూరి సైదులు, బెల్లంకొండ సైదులు, సోమయ్య, రాంబాబు, సీతా లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా పుల్లారావు బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సర్పంచ్ కొడారు బాబు, సొసైటీ చైర్మన్ జనార్దన్, మాజీ జెడ్పీటీసీ శివాజీనాయక్, హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రఫీ, పాషా పాల్గొన్నారు.